


**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్**

# నిశ్శబ్దమై, ఊరకుండుము

కొన్ని సంవత్సరాల క్రితం ఒకరోజు, కార్యాలయములో పనులను చూసిన తరువాత, సాల్ట్‌లేక్ సిటీలో వృద్ధుల సంరక్షణా కేంద్రములో రోగిగా ఉన్న వృద్ధురాలైన విధవరాలిని చూడాలనే బలమైన భావన నాకు కలిగింది. నేను నేరుగా అక్కడికి వెళ్ళాను.

నేను ఆమె గదికి వెళ్ళినప్పుడు, అది ఖాళీగా ఉండుటను నేను చూసాను. ఆమె వివరాల గురించి సేవకుడ్ని అడిగాను మరియు ఒక విశ్రాంతి పొందే స్థలానికి నడిపించబడ్డాను. అక్కడ ఈ ప్రియమైన విధవరాలు తన సహోదరితో మరియు మరొక స్నేహితురాలితో మాట్లాడుచున్నది. కలిసి మాకు ఆహ్లాదకరమైన సంభాషణ జరిగింది.

మేము మాట్లాడుకొనుచుండగా, విక్రయ యంత్రము నుండి డబ్బా సోడాను పొందటానికి గది యొక్క తలుపు వద్దకు ఒక వ్యక్తి వచ్చాడు. అతడు నన్ను చూచి, "సందేహంగా, మీరు టామ్ మాన్‌సనా, అని అడిగాడు."

"అవును," నేను జవాబిచ్చాను. "మీరు హెమింగ్‌వే లా కనబడుతున్నారు."

తాను స్టీఫెన్ హెమింగ్‌వే అని, అనేక సంవత్సరాల క్రితం నేను బిషప్పుగా ఉండగా నా సలహాదారునిగా సేవ చేసిన జీన్ అని నేను పిలిచిన అల్ఫ్రెడ్ యుజీన్ హెమింగ్‌వే యొక్క కొడుకునని, అతడు అంగీకరించాడు. తన తండ్రి ఇదే భవనములో ఉన్నాడని మరియు మరణానికి సమీపంగా ఉన్నాడని స్టీఫెన్ నాకు చెప్పాడు. జీన్ నన్ను కలవరిస్తున్నాడని, మరియు కుటుంబము నన్ను సంప్రదించటానికి కోరారు కాని నా టెలిఫోను నెంబరు కనుగొనలేకపోయారు.

వెంటనే నేను అనుమతి కోరి స్టీఫెన్‌తో నా పాత సలహాదారుని గది వద్దకు వెళ్ళాను, అక్కడ అతని మిగిలిన పిల్లలు కూడ కూడియున్నారు, అతని భార్య కొన్ని సంవత్సరాలకు ముందు చనిపోయింది. వారి తండ్రి తాను చనిపోకముందు నన్ను చూడాలని అతని పిలుపుకు జవాబివ్వాలని వారి గొప్ప కోరికకు మన పరలోక తండ్రి చేత జవాబు విశ్రాంతి పొందే స్థలంలో నేను స్టీఫెన్‌ను కలుసుకొనుట అని కుటుంబ సభ్యులు భావించారు. అవునని నేను కూడ భావించాను, ఎందుకనగా స్టీఫెన్ నేను ఉన్న గదిలోనికి ఖచ్చితంగా అదే సమయములో రానియెడల, ఆ భవనంలో జీన్ కూడ ఉన్నాడని నాకు తెలిసి ఉండేదికాదు.

మేము అతనికి ఒక దీవెన ఇచ్చాము. శాంతిగల ఆత్మ ప్రబలింది. మేము ఆహ్లాదకరంగా మాట్లాడుకున్నాము, తరువాత నేను వెళ్ళిపోయాను.

మరుసటి ఉదయము ఫోను ద్వారా జీన్ హెమింగ్‌వే చనిపోయాడని తెలిసింది—అతడు తన కొడుకు మరియు నా నుండి దీవెనను పొందిన కేవలము 20 నిముషాల తరువాత చనిపోయెను.

పరలోక తండ్రికి, ఆయన నడిపించే ప్రభావమునకు కృతజ్ఞతను తెలుపు మౌన ప్రార్థన నేను చేసాను, అది సంరక్షణ కేంద్రానికి నేను వెళ్ళుటను ప్రేరేపించింది

మరియు నా ప్రియమైన స్నేహితుడు అల్‌ఫ్రెడ్ యుజీన్ హెమింగ్‌వే వద్దకు నన్ను నడిపించింది.

ఆత్మ యొక్క ప్రకాశములో మేము మునిగి, వినయముగల ప్రార్థనలో పాల్గొని, యాజకత్వ దీవెనను ఉచ్చరించి—"బోధకుడా, తుఫాను రేగుచున్నది," అను కీర్తనలో చెప్పబడిన మాటలు ప్రతిధ్వనించినప్పుడు, ఆ సాయంత్రము జీన్ హెమింగ్‌వే యొక్క ఆలోచనలను ఆలోచించాలని నేను కోరుచున్నాను.

*ఆలస్యము చేయుము, ఓ ఆశీర్వదించబడిన*
*విమోచకుడా!*
*ఇక ఎన్నడును నన్ను ఒంటరిగా విడువకుము,*
*సంతోషముతో నేను దీవించబడిన నౌకాశ్రయమును*
*చేస్తాను*
*ఆనందకరమైన సముద్రతీరము పై విశ్రాంతి*
*తీసుకుంటాను.*

నేనింకా ఆ కీర్తనను ప్రేమిస్తున్నాను మరియు అది ఇచ్చు ఓదార్పును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను:

*తుఫాను విసిరిన సముద్రము యొక్క ఆగ్రహము*
*ఉందా*
*లేదా దయ్యములు లేక పురుషులు లేక ఏదైనప్పటికిని,*
*ఓడ ఉన్నచోట ఏ నీరు మ్రింగివేయలేదు*
*సముద్రము, భూమి మరియు ఆకాశముల యొక్క*
*బోధకుడు.*
*అవన్నియు మీ చిత్తమునకు ప్రియముగా లోబడతాయి.*
*శాంతి, ఊరకుండుడి. నిశ్శబ్దమై, ఊరకుండుము*[1]

కన్నీళ్ళు మరియు శోధనల గుండా, భయములు మరియు విచారములు ద్వారా, ప్రియమైన వారిని కోల్పోయిన హృదయవేదన మరియు ఒంటరితనము గుండా, జీవితము శాశ్వతమైనదనే అభయమున్నది. మన ప్రభువు మరియు రక్షకుడు అది నిజమనుటకు జీవించుచున్న సాక్ష్యము.[2] పరిశుద్ధ లేఖనములందు ఆయన మాటలు సరిపోవును: "ఊరకుండుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి" (కీర్తనలు 46:10). ఇది సత్యమని నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

వివరణలు
1. "Master, the Tempest Is Raging," *Hymns*, no. 105.
2. See Richard L. Evans, "So Let Us Live to Live Forever," *New Era*, July 1971, 18.

**ఈ సందేశమును బోధించుట**

ప్రియమైన వారిని కోల్పోయిన వారికి లేక ఒక శోధనతో పోరాడుచున్న వారికి ఈ సందేశము ఓదార్పునివ్వగలదు. అధ్యక్షులు మాన్‌సన్ యొక్క సందేశమునకు అదనముగా, మీరు బోధించువారి అవసరాలపై ఆధారపడి, క్రింది లేఖనాలలో ఒకటి పంచుకొనుటకు ఆలోచించుము: యోబు 19:25–26; 1 కొరింథీయులకు 15:19–22; మోషైయ 24:13–15; సిద్ధాంతము మరియు నిబంధనలు 122:7–9. ప్రేరేపించబడిన యెడల, మీ శ్రమలందు రక్షకుడు మీకిచ్చిన శాంతిని గూర్చి మీరు సాక్ష్యమివ్వగలరు.

## యువత

# దయచేసి నా హృదయమును స్వస్థపరచుము

**కెల్సీ లెడౌక్స్ చేత**

మా సోదరుని మరణ వర్ధంతిని పురస్కరించుకుని, అతడు చనిపోయినప్పటి నుండి నా సమయమును నేను ప్రతిబింబించాను. నేను అనుభవించిన తీవ్రమైన బాధ మాత్రమే కాదు కాని దేవుడు నాకిచ్చిన దీవెనలను కూడ నేను గుర్తు చేసుకున్నాను.

ప్రియమైన వారి మరణము దీవెనలు తేగలదని జనులు ఎలా చెబుతారో నేను ఎన్నడూ గ్రహించలేదు. నన్ను చాలా లోతుగా బాధించిన దాని కొరకు నేను సంతోషమును మరియు కృతజ్ఞతను సాధ్యముగా ఎలా కలిగియుండగలనో నేను గ్రహించలేకపోయాను. అయినను, ఒక రాత్రి నా అవలోకనమును పూర్తిగా మార్చివేసింది.

అర్ధరాత్రి నేను చాలా భారమైన హృదయముతో నిద్రలేచాను. ఆ బాధ నన్ను ఊపిరాడనట్లు చేసింది. నేను మోకరించాను మరియు నా పరలోక తండ్రికి ఏడుస్తూ ప్రార్థించాను. నా జీవితకాలమంతా యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము యొక్క అద్భుతమైన స్వస్థపరచు శక్తి గురించి నేను బోధింపబడ్డాను. ఇప్పుడు నా విశ్వాసము పరీక్షించబడింది. నేను నిజముగా నమ్ముచున్నానా? ఆ బాధను ఒంటరిగా పరిష్కరించుట నాకు చాలా కష్టమైనది.

అప్పుడు శాంతి, ఓదార్పు, మరియు ప్రేమగల భావన నా శరీరము మొత్తమును తుడిచివేసింది. దేవుడు తన చేతులను నా చుట్టూ చుట్టివేసి నేను అనుభవించిన తీవ్రమైన బాధ నుండి నన్ను కాపాడినట్లు నేను భావించాను. నాకు ఇంకా మా సోదరుడు గుర్తు వస్తున్నాడు, కాని నేను మరొక కన్నులతో చూడగలిగాను. ఈ అనుభవము నుండి నేనింకా నేర్చుకోవాల్సింది చాలా ఉన్నది.

ప్రభువు యొక్క ప్రేమ మరియు శాంతి లభ్యమవుతాయని నాకు తెలుసు. మనము కేవలము పాలుపంచుకోవాలి.

## పిల్లలు

# ఊరకుండుటకు ఎన్నుకోవాలి

మనము నెమ్మదిగా మరియు భక్తిగల గౌరవము కలిగియున్నప్పుడు, మనము శాంతిని అనుభవించగలము మరియు మన పరలోక తండ్రిని గూర్చి బలమైన సాక్ష్యమును పొందగలమని అధ్యక్షులు మాన్‌సన్ అన్నారు. మరియు పరిశుద్ధాత్మ మనము ఇతరులకు సహాయపడగల విధానములను గూర్చి మనల్ని బాగా ప్రేరేపించును.

మీరు నెమ్మదిగా ఉండగల ఒక విధానమును మీ తల్లిదండ్రులతో చర్చించుము లేక వ్రాయుము. తరువాత దానిని ప్రయత్నించుటకు ఈ వారము సమయము తీసుకొనుము. మీరు చేసిన తరువాత, మీకు కలిగిన భావనలు మరియు ప్రేరేపణలను గూర్చి మీ దిన చర్య పుసక్తములో మీరు వ్రాయగలరు.

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Translation of *First Presidency Message, March 2013* యొక్క అనువాదము, Telugu. 10663 421

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# దర్శించి బోధించు సందేశము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరిలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.* **అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళుము.**

మన ప్రవక్త అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ మనల్ని ఇలా ప్రోత్సహించారు, "మన సహాయము అవసరమైన వారిని విడిపించుటకు మరియు వారిని ఉన్నతమైన మార్గమునకు, మంచి మార్గమునకు పైకెత్తుటకు సమీపించుము. . . . ఇది ప్రభువు యొక్క కార్యము, మరియు మనము ప్రభువు పనిలో ఉన్నప్పుడు. . . . ప్రభువు యొక్క సహాయమును మనము హక్కుగా కలిగియున్నాము."[1]

అనేక సంవత్సరాల క్రితం లావెని కాల్ మరియు ఆమె దర్శించు బోధనా సహవాసి తక్కువ చైతన్యముగల సహోదరిని దర్శించారు. వారు తలుపు తట్టారు మరియు తన స్నానపు దుస్తులతో ఉన్న యౌవన తల్లిని చూసారు. ఆమె నీర్సంగా కనబడింది, కాని ఆమె సమస్య మద్యము అని వారు త్వరగా గ్రహించారు. దర్శించు బోధకులు కూర్చొని ప్రయాసపడుతున్న యౌవన తల్లితో మాట్లాడారు.

వారు వెళ్ళిన తరువాత, "ఆమె దేవుని యొక్క బిడ్డ. ఆమెకు సహాయపడాల్సిన అవసరము మాకున్నది," అని వారన్నారు. అందుచేత వారు తరచుగా దర్శించారు. ప్రతీసారి, వారు మంచిగా మారుటను వారు చూడగలిగారు మరియు భావించగలిగారు. ఉపశమన సమాజమునకు హాజరు కమ్మని వారు ఆ సహోదరిని అడిగారు. ఇష్టము లేనప్పటికిని, చివరకు ఆమె క్రమముగా హాజరుకాసాగింది. ప్రోత్సహించిన తరువాత, ఆమె, ఆమె భర్త, మరియు కూతురు సంఘానికి హాజరయ్యారు. భర్త పరిశుద్ధాత్మను అనుభూతిచెందాడు. "బిషప్పు సూచించిన దానిని నేను చేయబోవుచున్నాను," అతడన్నాడు. ఇప్పుడు వారు సంఘములో చురుకుగా ఉన్నారు మరియు దేవాలయములో బంధింపబడ్డారు.[2]

### *లేఖనముల నుండి*

3 నీఫై 18:32; సిద్ధాంతము మరియు నిబంధనలు 84:106; 138:56

### *మన చరిత్ర నుండి*

తప్పిపోయిన వారు యేసు క్రీస్తు యొక్క సువార్తకు తిరిగి వచ్చుటకు సహాయపడుట కడవరి దిన పరిశుద్ధునిగా ఉండుట మరియు ఉపశమన సమాజము యొక్క సభ్యురాలిగా ఉండుట యొక్క భాగముగా ఎల్లప్పుడు ఉన్నది. "మనము ఒకరినొకరి పట్ల కనికరము కలిగియుందాము . . . మరియు గ్రుడ్డివారు వారికై వారు మార్గమును చూడగలిగేంత వరకు చూడగలవారిని నడిపించనియ్యుము,"[3] అని అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801–77) అన్నారు.

ఉపశమన సమాజము యొక్క రెండవ ప్రధాన అధ్యక్షురాలు, ఒకరినొకరు బలపరచుకొనుటకు అమెరికా, యూటా, ఒగ్డాన్‌లో సహోదరీల ప్రయత్నాలను కృతజ్ఞతగా అంగీకరించారు. "(సేవల పదములలో), చాలా అధికము విరాళమివ్వబడుటను నేను బాగా ఎరిగియున్నాను అది (నివేదిక) పుస్తకాలను ఎన్నడూ సమీపించలేదు," ఆమె అన్నారు. కాని ఎవరి హృదయాలు చల్ల బడినవో వారిని సమీపించినప్పుడు సహోదరీల కార్యము యొక్క పరలోకపు నివేదిక ఉంచబడిందని గుర్తిస్తూ, ఆమె అన్నారు: "ఈ సమాజము ఆత్మలను రక్షించుటకు ఏర్పాటు చేయబడింది. . . . మీ విశ్వాసము, మీ దయ, మీ మంచి కార్యములు, మరియు మాటల యొక్క మరొక నివేదిక ఉంచబడింది. . . . ఏదీ తప్పిపోలేదు," అని అధ్యక్షులు జోసెఫ్ స్మిత్ అన్నారు.[4]

**వివరణలు**

1. Thomas S. Monson, "The Sacred Call of Service," *Liahona,* May 2005, 55, 56.
2. లావెని కాల్ యొక్క కూతురు నుండి ఉపశమన సమాజము యొక్క ప్రధాన అధ్యక్షత్వమునకు లేఖ.
3. *నా రాజ్యములోని కుమార్తెలు: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము* (2011), బ్రిగమ్ యంగ్.
4. *నా రాజ్యములోని కుమార్తెలు,* 83లో, ఎలైజా ఆర్. స్నో.

## *నేనేమి చేయగలను?*

1. తక్కువ చైతన్యముగల ఒక సహోదరిని నాతోపాటు ఉపశమన సమాజమునకు హాజరుకమ్మని అడుగుటకు నేను విశ్వాసము కలిగియున్నానా?
2. సువార్త గురించి నన్ను ప్రశ్నలు అడుగుటకు నేను కావలికాయు సహోదరీలు సౌకర్యముగా భావిస్తున్నారా?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రా నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12.
Translation of *Visiting Teaching Message, March 2013* యొక్క అనువాదము. Telugu. 10663 421